www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 147 | హైదరాబాద్ | శుక్రవారం | 15-08-2025 | పేజీలు: 05 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## హైదరాబాద్‌లో ఫారెన్ అమ్మాయిలతో వ్యభిచారం..



మాధాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వ్యభిచారం గృహంపై యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (AHTU) పోలీసులు దాడి చేశారు. గాయత్రి నగర్, పర్వత్ నగర్‌లోని బీఎస్ఆర్ సూపర్ లగ్జరీ లివింగ్ హోటల్‌లో గుట్టుచప్పుడు కాకుండా వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠాను పట్టుకున్నారు. దేశంలోని పలు రాష్ట్రాల నుంచి మహిళలను హైదరాబాద్‌కు రప్పించి వ్యభిచారంలోకి దించుతున్నట్లు పోలీసులు గుర్తించారు. Locanto, Skokka వెబ్‌సైట్లలో ప్రకటనలు ఇస్తూ, వాట్సాప్ ద్వారా కస్టమర్లను ఆకర్షిస్తున్నారు. ఓయో రూమ్స్, ఇతర హోటళ్లలో వ్యభిచారం నిర్వహిస్తున్నారు. బీఎస్ఆర్ సూపర్ లగ్జరీ కో లివింగ్ హోటల్‌పై దాడి చేసి ఝార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ, హర్యానా, పంజాబ్ రాష్ట్రాలకు చెందిన 7 మంది మహిళలు, ఉజ్బెకిస్తాన్, తుర్క్‌మెనిస్తాన్కు చెందిన మరో ఇద్దరు మహిళలను అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకున్న మహిళలను స్టేట్ హోమ్ కు తరలించారు. వ్యభిచారం నిర్వహిస్తున్న హామర్ సింగ్ (ఆర్గనైజర్), తమ్మి శ్రీనివాస్ (సూపర్వైజర్), పొకల వెంకటేశ్వర్లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. బెక్‌మెటోవా గుల్షాట్, రఖ్మానోవా మలికా @లోవినా బోరా, లక్ష్మణ్ తుము, ఆకాష్‌బజాజ్, గోరా మహ్మద్ వసీమ్, కె.పార్థిబన్ పరారీలో ఉన్నారని తెలిపారు. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (AHTU) పోలీసులు, 9 మంది ముఠాను అరెస్ట్ చేసి మాధాపూర్ పోలీసులకు అప్పగించారు...

# మూసీకి వరద ఉద్ధృతి..

- సురక్షిత ప్రాంతానికి లోతట్టు ప్రాంతాల ప్రజల తరలింపు
- హిమాయత్ సాగర్ నుంచి భారీగా నీటి విడుదల
- 20 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో
- 9 గేట్లు ఎత్తి 12 వేల క్యూసెక్కుల నీరు విడుదల

2






## నేడు ఎర్రవెల్లి ఫామ్‌హౌజ్‌కు కవిత..?

**జర్నలిస్ట్ డైరీ, హైదరాబాద్:**

రేపు ఎర్రవెల్లి ఫామ్‌హౌజ్‌కు ఎమ్మెల్సీ కవిత వెళ్లనున్నారు. చిన్న కుమారుడికి కేసీఆర్ ఆశీర్వాదం కోసం ఫామ్ హౌజ్‌కి వెళ్తున్నారు. రేపు మధ్యాహ్నం ఫామ్ హౌజ్‌కు వెళ్తున్నట్లు సమాచారం. ఎల్లుండి అమెరికాకు బయలు దేరనున్నారు. 15 రోజుల పాటు అమెరికా పర్యటనలోనే ఉండనున్నారు. కవిత చిన్న

మిగతా 2వ పేజీలో..



## బేగంబజార్‌లో కుప్పకూలిన బిల్డింగ్..

- బల్దియా అధికారులపై జనం ఫైర్!
- తెలంగాణలో కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలు
- లోతట్టు ప్రాంతాలు జలమయం

2

## డిబేట్‌కు నేను సిద్ధం.. దమ్ముంటే మీరు రండి!

- తెలంగాణలోనే యూరియా కొరత ఎందుకు
- యూరియా ఏమవుతుంది, ఎవరు తింటున్నారు
- కాంగ్రెస్ ఎక్కడ ఉంటే అక్కడ కృత్రిమ కొరత

2





2


## బెయిల్ రద్దు చేసిన సుప్రీంకోర్టు...

- దర్శన్, పవిత్ర గౌడ మళ్లీ అరెస్ట్
- రేణుకాస్వామి హత్య కేసులో నటుడు దర్శన్, పవిత్ర గౌడల బెయిల్ రద్దు
- బెయిల్ రద్దు చేస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పు
- తీర్పు వచ్చిన కొన్ని గంటల్లోనే ఇద్దరినీ అరెస్ట్ చేసిన బెంగళూరు పోలీసులు
- గతంలో కర్ణాటక హైకోర్టు మంజూరు చేసిన బెయిల్‌ను సవాలు చేసిన పోలీసులు
- పవిత్రకు అసభ్య సందేశాలు పంపాడనే ఆరోపణలతో రేణుకాస్వామి హత్య

# రాష్ట్ర ఆదాయం పెంచాలి..

- ఆదాయార్జన శాఖలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 8% ఆదాయ వృద్ధి లక్ష్యం
- కాంట్రాక్టర్లు రాష్ట్రంలోనే పెట్రోల్, డీజిల్ కొనేలా చర్యలు
- మద్యం ఆదాయం కన్నా ప్రజారోగ్యమే ప్రభుత్వానికి ముఖ్యం
- ఎర్రచందనం విక్రయాలతో రూ.1,500 కోట్ల ఆదాయంపై అంచనా
- భూముల విలువలు మార్కెట్‌కు అనుగుణంగానే ఉండాలని స్పష్టం

2



# జమ్మూకశ్మీర్‌లో క్లౌడ్ బరస్ట్.. 38కి పెరిగిన మృతులు!



2

## కీలక ప్రాంతాల్లో హైడ్రా కమిషనర్ పర్యటన..



**తెలంగాణ బ్యూరో, (సిద్దిపేట పవర్):**

భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో ముంపునకు గురయ్యే వివిధ ప్రాంతాలను హైడ్రా (HYDRA) కమిషనర్ ఏవీ రంగనాథ్ గురువారం పరిశీలించారు. వరద తీవ్రతను పరిశీలించిన ఆయన ఎక్కడా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బంజారాహిల్స్‌లోని అంబేద్కర్ బస్తీలో ఇటీవల కూలిపోయిన నాలా రిటైనింగ్ వాల్ పరిసరాలను తనిఖీ చేశారు. ఈ గోడ కూలిపోవడంతో వరద తమ ప్రాంతాలను ముంచెత్తుతోందంటూ స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు కమిషనర్ రంగనాథ్ అక్కడ పర్యటించారు.

ఇప్పటికే రిటెయినింగ్ వాల్ నిర్మాణ పనులు ప్రారంభమవ్వగా, త్వరితగతిన పూర్తి చేయాలని అక్కడ పనులు చేపట్టిన కాంట్రాక్టర్‌ను రంగనాథ్ ఆదేశించారు. అనంతరం పాతబస్తీలోని తలాబ్‌చంచలం డివిజన్‌లో ఆయన పర్యటించారు. అక్కడ గుర్రం చెరువు నుంచి మూసీని కలిపే వరద కాలువను పరిశీలించారు. ఈ కాలువలో కొన్నేళ్లుగా పూడికను తీయకపోవడంతో పరిసర ప్రాంతాల్లోని వందలాది కాలనీలకు వరద ముప్పు వచ్చేదని, కానీ, ఇటీవల హైడ్రా పనులు చేపట్టడంతో ఈ ఏడాది ఇబ్బంది ఏర్పడలేదని స్థానికులు కమిషనర్‌తో చెప్పారు. గత

మిగతా 2వ పేజీలో..



## డిబేట్‌కు నేను సిద్ధం.. దమ్ముంటే మీరు రండి!

- తెలంగాణలోనే యూరియా కొరత ఎందుకు
- యూరియా ఏమవుతుంది, ఎవరు తింటున్నారు
- కాంగ్రెస్ ఎక్కడ ఉంటే అక్కడ కృత్రిమ కొరత

**తెలంగాణ బ్యూరో, (సిద్దిపేట పవర్):**

ఏ రాష్ట్రంలో రాని యూరియా కొరత తెలంగాణలోనే ఎందుకు వస్తుందని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ప్రశ్నించారు. గతం కన్నా ఎక్కువ తెలంగాణకు కేంద్రం ఇచ్చిందని, ఇంకా కొంత మొత్తమే ఇవ్వాల్సి ఉందన్నారు. యూరియా ఏమవుతుంది, ఎవరు తింటున్నారు అని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులే ఫెర్టిలైజర్ షాపులకు వెళ్లకుండా డైవర్ట్ చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ఎక్కడ ఉంటే అక్కడ కృత్రిమ కొరత సృష్టిస్తుందని ఎద్దేవా చేశారు. యూరియా కొరతపై తాను డిబేట్‌కు సిద్ధం అని, దమ్ముంటే కాంగ్రెస్ నాయకులు చర్చకు రండని రాంచందర్ రావు సవాల్ విసిరారు.

'ఏ రాష్ట్రంలో రాని యూరియా కొరత తెలంగాణలోనే ఎందుకు వస్తుంది. యూరియాను గతం కన్నా ఎక్కువగా తెలంగాణకు కేంద్రం ఇచ్చింది. ఇంకా కొంత మాత్రమే ఇవ్వాల్సి ఉంది. యూరియా ఏమవుతుంది, ఎవరు తింటున్నారు. కాంగ్రెస్ నాయకులే ఫెర్టిలైజర్ షాపులకు వెళ్లకుండా డైవర్ట్ చేస్తున్నారు. కేంద్రం రైతులకి మేలు చేస్తుంది. కాంగ్రెస్ మాత్రం రైతులకు ద్రోహం చేస్తుంది. ఎరువులు ఎటు వెళ్తున్నాయో దమ్ముంటే దర్యాప్తు చేయండి, లేదంటే సీబీఐకి అనుమతి ఇవ్వండి. దర్యాప్తుకు ఇవ్వడానికి ఈ ప్రభుత్వంకు దమ్ము లేదు. కాంగ్రెస్ ఎక్కడ అధికారంలోకి వస్తే అక్కడ ఆ పార్టీ నాయకులే దళారులు. నాయకులే బ్లాక్ మార్కెట్ చేస్తారు. ఏ రాష్ట్రానికి ఎంత కోటా అనేది ముందే ఫిక్స్ అయి ఉంటుంది. బీఆర్ఎస్ ఆరోపణలు కరెక్ట్ కాదు. కాంగ్రెస్ ఎక్కడ ఉంటే అక్కడ కృత్రిమ కొరత సృష్టిస్తుంది. నేను డిబేట్‌కు సిద్ధంగా ఉన్నా, దమ్ముంటే రండి' అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు సవాల్ విసిరారు.



## బేగంబజార్‌లో కుప్పకూలిన బిల్డింగ్..

- బల్దియా అధికారులపై జనం ఫైర్!
- తెలంగాణలో కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలు
- లోతట్టు ప్రాంతాలు జలమయం

**తెలంగాణ బ్యూరో, (సిద్దిపేట పవర్):**

గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు తెలంగాణ రాష్ట్రంలో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలు జిల్లాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో జోరు వానలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మరోవైపు భారీ వర్షాలకు నగరంలోని బేగంబజార్‌లో ఓ పురాతన బిల్డింగ్ కుప్పకూలింది. ఘటన సమయంలో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

భవనం శిథిలావస్థకు చేరుకుందని, వెంటనే కూల్చేయాలని జీహెచ్ఎంసీ అధికారులు గతంలోనే యజమానికి నోటీసులు ఇచ్చారు. అయితే జీహెచ్ఎంసీ హెచ్చరికలను భవన యజమాని పట్టించుకోలేదు. బిల్డింగ్ కూలిపోగా.. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో సరిపోయింది. జీహెచ్ఎంసీ అధికారులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని యజమానిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బేగంబజార్‌లో ఇలాంటి పురాతన బిల్డింగ్స్ లోనే వ్యాపారులు షాప్స్ కొనసాగిస్తున్నారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతం కావడంతో కూలిపోయే స్థితిలో ఉన్న భవనాలను కూల్చేయాలని పబ్లిక్ డిమాండ్ చేస్తున్నారు. బల్దియా అధికారులు కేవలం నోటీసులు ఇచ్చి సరిపెడుతున్నారని జనాలు ఫైర్ అవుతున్నారు.

## రేపు ఎర్రవెల్లి ఫామ్‌హౌజ్‌కు కవిత..?

**మొదటిపేజీ తరువాయి**

కుమారుడిని అమెరికాలో యూనివర్సిటీలో జాయిన్ చేయనున్నారు. కొన్ని రోజులుగా కేటీఆర్, కవితకు మధ్య గ్యాప్ పెరుగుతూ వచ్చిన విషయం తెలిసిందే.

ఇదిలా ఉండగా.. ఇటీవల మాజీ మంత్రి కేటీఆర్‌తో గ్యాప్‌పై మాట్లాడటానికి ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఇష్టపడలేదు. కేటీఆర్‌కు రాఖీ ఎందుకు కట్టలేదనే మీడియా ప్రశ్నకు సమాధానం చెప్పకుండా ఆమె దాటవేశారు. బీఆర్ఎస్‌పైనే ఎందుకు ఫోకస్ చేస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి ఒక మాట, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరోమాట మాట్లాడుతారని ఎద్దేవా చేశారు. ఈ నెల ఆగస్టు పదిన బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో కవిత మీడియాతో మాట్లాడారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌కు బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ వార్నింగ్ ఇచ్చినా.. బీజేపీ హైకమాండ్ ఎందుకు చర్చించలేదని నిలదీశారు. దసరా తర్వాత సింగరేణి యాత్ర చేస్తానని ప్రకటించారు ఎమ్మెల్సీ కవిత.



# మూసీకి వరద ఉద్ధృతి.. తస్మాత్ జాగ్రత్త!

- సురక్షిత ప్రాంతానికి లోతట్టు ప్రాంతాల ప్రజల తరలింపు
- హిమాయత్ సాగర్ నుంచి భారీగా నీటి విడుదల
- 20 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో
- 9 గేట్లు ఎత్తి 12 వేల క్యూసెక్కుల నీరు విడుదల

**తెలంగాణ బ్యూరో, (సిద్దిపేట పవర్):**



రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో జంట జలాశయాలకు వరద ఉద్ధృతి పెరిగింది. గ్రేటర్ హైదరాబాద్ వాసుల దాహార్తిని తీర్చే ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాలకు ఎగువ ప్రాంతాలైన వికారాబాద్, చేవెళ్ల, తాండూరు, శంకర్‌పల్లి, అనంతగిరిహిల్స్ తదితర ప్రాంతాల్లో వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో, హిమాయత్ సాగర్‌లోకి సుమారు 20 వేల క్యూసెక్కుల వరద ఇన్‌ఫ్లోగా వస్తోంది. రిజర్వాయర్ నీటి మట్టం పూర్తి స్థాయికి చేరటంతో అధికారులు గురువారం ఉదయం 10 గంటల సమయంలో 4 గేట్లు, ఆ తర్వాతి గంటకు మరో 2 గేట్లు, ఆ తర్వాత మరో గేటును మూడు అడుగుల మేరకు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

మొత్తం 9 గేట్లను ఎత్తి 12 వేల 50 క్యూసెక్కుల నీటిని దిగువ మూసీ నదిలోకి విడుదల చేస్తున్నారు. జలాశయానికి అత్యంత సమీపంలో ఉన్న బండ్లగూడ జాగీర్ ప్రాంతంలోని లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి నీరు చేరింది. దీంతో, అక్కడి స్థానికులను రెవెన్యూ, పోలీసు, జలమండలి అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. బండ్లగూడ జాగీర్, రాజేంద్రనగర్, అత్తాపూర్, పురానాపూల్, నయాపూల్, చాదర్ ఘాట్ ప్రాంతాల్లో మూసీ నది ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. మూసరాంబాగ్ బ్రిడ్జి వద్ద బ్రిడ్జి పైనుంచి వరద నీరు ప్రవహిస్తోంది. దీంతో, వాహన రాకపోకలను పోలీసులు నిలిపివేశారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు చెందిన రెవెన్యూ అధికారులు ఎప్పటికపుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.

అవసరమైన చోట లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు, సురక్షిత ప్రాంతాలకు తరలించటంలో నిమగ్నమయ్యారు. రాజేంద్రనగర్‌లో చేపలు పట్టేందుకు నదీలోకి వెళ్లిన ఓ వ్యక్తి నీటిలో చిక్కుకోగా, అధికారులు రక్షించారు. ఉదయం 9 గంటల ప్రాంతంలో హిమాయత్ సాగర్ రిజర్వాయర్ 9 గేట్లను 4 అడుగుల మేర ఎత్తి వరద నీటిని దిగువకు విడుదల చేశారు. మధ్యాహ్నం తర్వాత ఇన్ ఫ్లో వెయ్యి క్యూసెక్కులకు తగ్గటంతో ప్రస్తుతం హిమాయత్ సాగర్‌కు 19,000 క్యూసెక్కులుగా నమోదయింది. మధ్యాహ్నం నుంచి 12 వేల 46 క్యూసెక్కుల అవుట్ ఫ్లోగా కొనసాగినట్లు జలమండలి వెల్లడించింది.

మరోవైపు, ఉస్మాన్ సాగర్ (గండిపేట్) రిజర్వాయర్‌కు 2,800 క్యూసెక్కుల వదర నీరు వస్తున్నట్లు జలమండలి అధికారులు తెలిపారు. రిజర్వాయర్ మొత్తం సామర్థ్యం 3.9 టీఎంసీలుగా కాగా, ప్రస్తుతం 2.919 టీఎంసీలుగా ఉంది. పూర్తి స్థాయి నీటి మట్టం 1,790 అడుగులు కాగా, ప్రస్తుతం 1785.50 అడుగులకు నీటి మట్టం చేరిందని అధికారులు వెల్లడించారు. ఈ రిజర్వాయర్ నీటి మట్టం గరిష్ట స్థాయి చేరటానికి మరో టీఎంసీ వరద నీరు రావాల్సి ఉంటుందని, ఆ తర్వాత పరిస్థితిని బట్టి అవసరమైతే ఈ జలాశయం గేట్లను ఎత్తే విషయాన్ని పరిశీలిస్తామని అధికారులు వెల్లడించారు.

**హుస్సేన్ సాగర్ నుంచి 820 క్యూసెక్కుల నీరు విడుదల**

నగరం నడి బొడ్డున ఉన్న హుస్సేన్ సాగర్‌లోకి కూడా భారీగా వరద నీరు చేరుతోంది. ప్రధానంగా పంజాగుట్ట, బల్కాపూర్, బేగంపేట, పికెట్ నాలాల నుంచి భారీగా వరద నీరు చేరుతుండటంతో జీహెచ్ఎంసీ ఇంజనీర్లు 820 క్యూసెక్కుల నీటిని హోటల్ మారియేట్ వద్ద ఉన్న తూముల ద్వారా 820 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. హుస్సేన్ సాగర్ 'సర్ ప్లస్' నాలాకి ఇరువైపులా ఉన్న బస్తీ వాసులను జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారులు అప్రమత్తం చేశారు. ఎక్కువ మొత్తంలో దిగువకు నీటిని విడుదల చేసే అవసరం ఏర్పడితే కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు కూడా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. హుస్సేన్ సాగర్ పూర్తి స్థాయి నీటి మట్టం 513.41 మీటర్లు కాగా, గరిష్ట నీటి మట్టం 514.75 మీటర్లు. ప్రస్తుత నీటి మట్టం 513.30 మీటర్లు ఉందని జీహెచ్ఎంసీ ఇంజనీర్లు వెల్లడించారు.

**హిమాయత్ సాగర్ రిజర్వాయర్ వివరాలు:**

పూర్తి స్థాయి నీటి మట్టం : 1763.50 అడుగులు
ప్రస్తుత నీటి స్థాయి : 1763.20 అడుగులు
రిజర్వాయర్ పూర్తి సామర్థ్యం : 2.970 టీఎంసీలు
ప్రస్తుత సామర్థ్యం : 2.855 టీఎంసీలు
ఇన్ ఫ్లో : 19000 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 12046 క్యూసెక్కులు
మొత్తం గేట్ల సంఖ్య : 17
ఎత్తిన గేట్ల సంఖ్య : 9 (నాలుగు అడుగుల మేరకు)

## కీలక ప్రాంతాల్లో హైడ్రా కమిషనర్ పర్యటన..

**మొదటిపేజీ తరువాయి**

15 రోజులుగా జరుగుతున్న సిల్ట్ తొలగింపు పనులను హైడ్రా కమిషనర్ పరిశీలించారు. మెషినరీని పెంచి వెంటనే ఈ పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను రంగనాథ్ ఆదేశించారు.

**బేగంబజార్‌లో కూలిన పాతకాలపు భవనం**

వరుసగా నగరంలో కురుస్తున్న వర్షాల కారణంగా బేగంబజార్‌లో ఓ పాతకాలం నాటి భవనం కుప్పకూలింది. ఈ భవనం ఇప్పటికే కాలం చెల్లిందని, వెంటనే కూల్చివేయాలంటూ జీహెచ్ఎంసీ యజమానికి ఇటీవలే నోటీసులు జారీ చేసినా పట్టించుకోలేదని తెలిసింది. శిథిలావస్తలో ఉన్న ఆ భవనానికి కనీసం మరమ్మతులు కూడా చేపట్టకపోగా, అదే భవనంలో వ్యాపార సంస్థలను అద్దెకు కొనసాగించారు. గురువారం తెల్లవారు జామున ఈ పాతకాలపు భవనం కూలినట్లు, భవనం కూలిన సమయంలో ఎవరూ అక్కడ లేకపోవటంతో ప్రాణ నష్టం జరగలేదు. దీంతో, అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.

**పక్కాగా సహాయక చర్యలు: కమిషనర్ కర్ణన్**

తెలంగాణ బ్యూరో, స్వేచ్ఛ: హైదరాబాద్ మహానగరంలో వరుసగా మూడు రోజుల నుంచి వర్షాలు కురుస్తుండడంతో సిటీలోని అన్ని చోట్ల పక్కాగా సహాయక చర్యలు చేపట్టాలని జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ అధికారులను ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో రాజేంద్ర నగర్ సర్కిల్‌లో జీహెచ్ఎంసీ కమిషనర్ గురువారం చార్మినార్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. జల్‌పల్లి చెరువుతో పాటు లోతట్టు ప్రాంతాలను కమిషనర్ పరిశీలించారు. వర్షాకాలంలో ప్రజల భద్రతా కోసం తీసుకుంటున్న చర్యలను క్షేత్ర స్థాయిలో ఆయన సమీక్షించారు. మరో 3 రోజులు జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్‌తో పాటు అన్ని విభాగాల అధికారులు అలర్ట్‌గా ఉండాలని ఆదేశించారు. నగర ప్రజల ఇబ్బందులను దూరం చేసేందుకు ట్రాఫిక్, విపత్తు బృందాలు కలసికట్టుగా పని చేయాలని ఆదేశించారు. వాటర్ లాగింగ్ పాయింట్‌లపై ప్రత్యేక దృష్టి సారించి, వీలైనంత త్వరగా వాటర్‌ను తోడేసి ట్రాఫిక్ ఫ్లో సజావుగా జరిగేలా చూడాలిని సూచించారు. ముఖ్యంగా వర్షాల కారణంగా ఎక్కడా కూడా ప్రాణ నష్టం జరగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షకాలంలో నగర పౌరులకు అసౌకర్యం కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండి, తక్షణ చర్యలు చేపట్టాలనీ కమిషనర్ ఆదేశాలిచ్చారు.

## బెయిల్ రద్దు చేసిన సుప్రీంకోర్టు...

- దర్శన్, పవిత్ర గౌడ మళ్లీ అరెస్ట్
- గతంలో కర్ణాటక హైకోర్టు మంజూరు చేసిన బెయిల్‌ను సవాలు చేసిన పోలీసులు
- పవిత్రకు అసభ్య సందేశాలు పంపాడనే ఆరోపణలతో రేణుకాస్వామి హత్య

**తెలంగాణ బ్యూరో, (సిద్దిపేట పవర్):**

అభిమాని రేణుకాస్వామి హత్య కేసులో కన్నడ నటుడు దర్శన్, ఆయన స్నేహితురాలు పవిత్ర గౌడలకు సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో వారికి గతంలో మంజూరైన బెయిల్‌ను సర్వోన్నత న్యాయస్థానం రద్దు చేయడంతో, బెంగళూరు పోలీసులు వీరిద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. ఈ పరిణామం కన్నడ చిత్ర పరిశ్రమలో మరోసారి కలకలం రేపింది.

సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన కొన్ని గంటల వ్యవధిలోనే పోలీసులు రంగంలోకి దిగారు. మొదట పవిత్రా గౌడను ఆమె నివాసంలో అరెస్ట్ చేయగా, అనంతరం హొసకెరెహళ్లిలోని భార్య ఇంట్లో ఉన్న దర్శన్‌ను అదుపులోకి తీసుకున్నారు. మీడియా కంటపడకుండా ఉండేందుకు దర్శన్ వెనుక గేటు నుంచి ఇంట్లోకి వెళ్లినట్లు తెలిసింది.

గతేడాది డిసెంబరులో కర్ణాటక హైకోర్టు దర్శన్, పవిత్రలకు బెయిల్ మంజూరు చేయగా, దీనిని రాష్ట్ర పోలీసులు సుప్రీంకోర్టులో సవాలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన సర్వోన్నత న్యాయస్థానం, బెయిల్‌ను రద్దు చేస్తూ, కేసు విచారణను వేగవంతం చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

చిత్రదుర్గకు చెందిన రేణుకాస్వామి అనే యువకుడు, పవిత్రా గౌడకు సోషల్ మీడియాలో అసభ్యకరమైన సందేశాలు పంపాడనే ఆరోపణలతో ఈ దారుణ హత్య జరిగింది. అతడిని కిడ్నాప్ చేసి, చిత్రహింసలకు గురిచేసి హత్య చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. బాధితుడికి కరెంట్ షాక్ ఇచ్చినట్లు కూడా పోస్టుమార్టం నివేదికలో వెల్లడవడంతో ఈ కేసు తీవ్రత బయటపడింది. ఈ కేసులో దర్శన్, పవిత్రలతో కలిపి మొత్తం 15 మంది నిందితులుగా ఉన్నారు.

# జమ్మూకశ్మీర్‌లో క్లౌడ్ బరస్ట్.. 38కి పెరిగిన మృతులు!

**జమ్మూకశ్మీర్, (సిద్దిపేట పవర్):**

జమ్మూకశ్మీర్‌లోని చోసిటీలో గురువారం చోటు చేసుకున్న భారీ క్లౌడ్‌బరస్ట్ పెను విషాదం నింపింది. ఒక్కసారిగా మెరుపు వరదలు రావడంతో జరిగిన విషాదంలో ఇప్పటివరకు 38 మృతదేహాలను వెలికితీసినట్లు అధికారులు వెల్లడించారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. శిథిలాల కింద మరింత మంది చిక్కుకొని ఉంటారని భావిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఘటనా స్థలంలో పెద్ద ఎత్తున సహాయక చర్యలు చేపట్టి 120 మందిని కాపాడగా.. వీరిలో 38మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మృతుల్లో ఇద్దరు సీఐఎస్ఎఫ్ సిబ్బంది ఉన్నారని తెలిపారు. ఘటనా స్థలంలో ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, పోలీసులు, ఆర్మీ, స్థానిక వాలంటీర్లు ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. కిశ్త్‌వాడ్ జిల్లాలోని ప్రఖ్యాత మాచైల్ మాతా (చండీ) మందిరానికి వెళ్లే యాత్ర బేస్ పాయింట్ ఇదే. ఇక్కడే యాత్రికులు తమ వాహనాలు ఉంచి.. కాలి నడకన దర్శనానికి వెళ్తుంటారు.

**ఉత్తరకాశీ విలయానికి.. 'క్లౌడ్ బరస్ట్' కారణం కాదా?**

"కిశ్త్‌వాడ్ ప్రాంతంలోని చోసిటీలో మెరుపు వరదలు (Cloudburst in Kishtwar) చోటుచేసుకొన్నాయి. ఇది మాచైల్ మాత మందిర యాత్రకు బేస్ క్యాంప్. సహాయక కార్యక్రమాలు మొదలయ్యాయి" అని సహాయ కమిషనర్ పంకజ్ శర్మ వెల్లడించారు. మరోవైపు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ (Jitendra Singh) స్పందిస్తూ "చోసిటీలో క్లౌడ్ బరస్ట్‌లో భారీగా ప్రాణనష్టం చోటు చేసుకొనే ప్రమాదం ఉంది. అధికారులు తక్షణమే రంగంలోకి దిగారు. నష్టం అంచనా వేయడం.. వైద్య సౌకర్యాలు కూడా వేగంగా ఏర్పాటు చేస్తున్నారు. నా ఆఫీస్‌కు నిరంతరం అప్‌డేట్లు అందుతున్నాయి. అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తాం'' అని పేర్కొన్నారు.

**మాచైల్ యాత్ర నిలిపివేత**

రెండు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఇప్పటికే చోసిటీకి తరలి వెళ్లాయి. అదనపు ఎస్డీఆర్ఎఫ్ బృందాలు, హెలికాప్టర్లను సిద్ధం చేస్తున్నారు. మాచైల్ మాతా మందిరం సముద్ర మట్టానికి సుమారు 2,800 మీటర్ల ఎత్తులో ఉంది. జులై 25న ఈ యాత్ర మొదలైంది. జమ్మూ (Jammu Kashmir) డివిజన్ నుంచి వేల సంఖ్యలో యాత్రికులు ఇక్కడకు వచ్చారు. సెప్టెంబర్ 5వ తేదీన ఈ యాత్ర ముగియనుంది. ఈ పెను విషాదం నేపథ్యంలో మాచైల్ యాత్రను నిలిపివేశారు.

**హిమాచల్ ప్రదేశ్‌లో కూడా..**

హిమాచల్ ప్రదేశ్‌లో కూడా భారీ వర్షాలు కొనసాగుతున్నాయి. అక్కడ బుధవారం క్లౌడ్‌బరస్ట్‌లు చోటు చేసుకొన్నాయి. శిమ్లా, లాహోల్‌స్పితి ప్రాంతాల్లో చాలా నిర్మాణాలు కొట్టుకుపోయాయి. దాదాపు జాతీయ రహదారులతో సహా 300 మార్గాలను మూసివేశారు. శిమ్లాలోని విద్యుత్తు సరఫరా కార్యాలయం కూడా దెబ్బతింది. ఇక కుల్లు జిల్లాలో క్లౌడ్ బరస్ట్ చోటు చేసుకొందని కలెక్టర్ వెల్లడించారు.

**కంట్రోల్ రూమ్ ఏర్పాటు.. హెల్ప్ లైన్ నంబర్లు ఇవే..**

కిశ్త్‌వాడ్ ప్రాంతంలోని చోసిటీలో ఆకస్మిక వరదలతో జమ్మూకశ్మీర్ అధికార యంత్రాంగం అప్రమత్తమైంది . ప్రజలు, యాత్రికులకు సహాయం అందించేందుకు కంట్రోల్ రూమ్, హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేసింది. ఐదుగురు అధికారులను కంట్రోల్ రూమ్‌లో అందుబాటులో ఉంచింది. ఈ నంబర్‌లకు 9858223125, 6006701934, 9797504078, 8492886895, 8493801381, 7006463710 కాల్ చేయొచ్చని సూచించారు. అలాగే, కిశ్త్‌వాడ్ జిల్లా కంట్రోల్ నంబర్లు 01995259555 and 9484217492, పోలీస్ కంట్రోల్ రూం నంబర్ 9906154100కు కాల్ చేయొచ్చని సూచించింది.

# రాష్ట్ర ఆదాయం పెంచాలి..



**ఆంధ్రప్రదేశ్, (సిద్దిపేట పవర్):**

గత ఏడాదితో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ఆదాయంలో 8 శాతం వృద్ధి నమోదు కానుందనే అంచనాలను పరిశీలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. ఆదాయార్జనలో మరింత శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర నిధులు, టాక్స్ డెవల్యూషన్‌పై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ఏపీ టాక్స్ ఇన్ఫర్మేషన్ సిస్టం ద్వారా పన్ను వసూళ్లను పర్యవేక్షించాలని, సేవల రంగం ద్వారా ఎక్కువ పన్ను ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు.

గురువారం నాడు ఆదాయార్జన శాఖలపై సచివాలయంలో అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. సొంత ఆదాయ వనరులు పెంచుకునేందుకు అన్ని మార్గాలపైన దృష్టి పెట్టాలని సూచించిన ముఖ్యమంత్రి... రాష్ట్రంలో చేపట్టే కాంట్రాక్టు పనులకు వినియోగించే వాహనాల పెట్రోలు, డీజిల్ ఉత్పత్తులను రాష్ట్రంలోనే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని కాంట్రాక్టు సంస్థలు పొరుగు రాష్ట్రాల్లో పెట్రోలియం ఉత్పత్తులు కొనుగోలు చేయటం వల్ల రాష్ట్ర ఆదాయం కోల్పోతున్నామని, దీనిని అధిగమించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

**మద్య ఆదాయం కంటే ప్రజారోగ్యమే ముఖ్యం**

కూటమి ప్రభుత్వానికి ఎక్సైజ్ ఆదాయం కంటే ప్రజారోగ్యమే ముఖ్యమని సీఎం స్పష్టం చేశారు. మరోవైపు, ఆర్థిక లావాదేవీలకు అనుగుణంగానే భూ రిజిస్ట్రేషన్ విలువలు ఉండాలని నిర్దేశించారు. క్రయ విక్రయాలును శాస్త్రీయంగా విశ్లేషించాలని... భూమి విలువలు పెంచుకుంటూ పోవటం సరికాదని అన్నారు. మార్కెట్ విలువలు, ప్రాపర్టీ డేటా కోసం డేటా అనలటిక్స్ వినియోగించాలని అన్నారు. పన్ను ఎగవేతలను గుర్తించడానికి, ప్రభుత్వ ఆదాయంలో లీకేజీలను అరికట్టేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను వినియోగించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు సమగ్ర ప్రణాళికలు చేయండంతో పాటు సాంకేతిక వినియోగంపై దృష్టి సారించాలని సూచించారు.

**ఈవీలకు రాయితీల కొనసాగింపు**

భూమి వివరాలను జీఐఎస్ ద్వారా ల్యాండ్ మ్యాపింగ్ చేయాలని, ఈరిజిస్ట్రేషన్లు, బౌండరీలను జీఐఎస్ సహాయంతో మ్యాప్ చేయాలని సూచించారు. వాహనాల పన్ను చెల్లింపులు సక్రమంగా జరిగేలా ఆర్టీజీఎస్, సీసీ కెమెరాలను ఉపయోగించాలని సీఎం స్పష్టం చేశారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించేందుకు ప్రస్తుతం ఇస్తున్న రాయితీని కొనసాగించాలని ఆదేశించారు. స్క్రాప్ వాహనాల పాలసీని కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా అమలు చేయాలని సీఎం సూచించారు. డ్రోన్, శాటిలైట్ టెక్నాలజీతో గనుల తవ్వకాలను గుర్తించి డేటా అనలటిక్స్ ద్వారా ఆదాయాన్ని పర్యవేక్షించాలని సీఎం స్పష్టం చేశారు.

**మున్సిపాలిటీల్లో ఆటో మ్యుటేషన్**

ఆర్టీజీఎస్ ద్వారా వచ్చే వివరాలతో పాటు టెక్నాలజీ ఆధారంగా రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లలో ఆటో మ్యుటేషన్ జరగాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మున్సిపల్ రికార్డుల్లో తప్పులు సవరించి జియో ట్యాగింగ్ చేయాలని సీఎం సూచించారు. ఆధార్, మొబైల్, ఎలక్ట్రిసిటీ డేటాను కూడా అనుసంధానించి పన్ను వసూళ్ళ ప్రక్రియను పటిష్టంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. స్వామిత్వ సర్వే ద్వారా గ్రామకంఠాల గుర్తింపు ప్రక్రియ 2026 ఫిబ్రవరికి పూర్తి అవుతుందని అధికారులు తెలిపారు. పంచాయతీల్లో నిర్వహించే ఖాతాలను ఆడిట్ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అటవీశాఖ వద్ద ఉన్న ఎర్రచందనం నిల్వలతో రూ.1,500 కోట్ల మేర ఆదాయం వచ్చే అవకాశముందని... అంతర్జాతీయ మార్కెట్‌లో ఎర్రచందనం విక్రయాలపై దృష్టి పెట్టాలన్నారు. వెదురు ఉత్పత్తుల ద్వారా ఆదాయం ఆర్జించే మార్గాలను కూడా చూడాలన్నారు.

## జాతీయ జెండా ను సరిచేస్తుండగా కరెంట్ షాక్

**విద్యుత్ ఘాతం తో పంచాయతీ కార్మికుడు మృతి**

**చేర్యాల, ఆగస్టు 14 (సిద్దిపేట పవర్)**

చేర్యాల మండలం వేచరేణి గ్రామానికి చెందిన ఏం.డీ. మోహీన్ పాషా (32) గ్రామపంచాయతీ కార్యాలయంలో లో పారిశుద్ధ్య కార్మికుడు గా విధులు నిర్వహిస్తున్నాడు..ఈ క్రమంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జెండా పైపు (ఇనుప) ను శుద్ధి చేసే క్రమంలో ప్రమాద వశాత్తూ 11 కేవీ విద్యుత్ వైర్లకు తగిలింది.. కరెంట్ షాక్ తో మోహీన్ పాషా అక్కడిక్కడే మృతి చెందడం జరిగింది, మృతునికి ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు..






## చిన్నారుల శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల సందడి

**సికింద్రాబాద్, ఆగస్టు 14 ( సిద్దిపేట పవర్):**

బోలాక్పూర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో గురువారం ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహించారు. నర్సరీ ఎల్కేజీ యూకేజీ విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో పలు సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ఉట్టి కొట్టడం, నృత్య ప్రదర్శనలతో ఆడి పాడి సందడి చేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ డాక్టర్ మంచాల శ్రీనివాసులు మాట్లాడుతూ.. పిల్లల్లో భక్తి భావం, మన సంస్కృతిని పెంపొందించుటకు ఇలాంటి వేడుకలు దోహదపడుతాయన్నారు. కార్యక్రమంలో స్కూల్ టీచర్లు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



## చేర్యాల లో సందడి చేసిన అనసూయ, బులిరాజు

**చేర్యాల శుభవర షాపింగ్ మాల్ ఓపెన్**

**చేర్యాల, ఆగస్టు 14 (సిద్దిపేట పవర్)**

చేర్యాల లో గురువారం రోజున శుభవార షాపింగ్ మాల్ ఓపెనింగ్ సందర్భంగా యాక్టర్, యాంకర్ అనసూయ, చైల్డ్ ఆర్టిస్ట్ బులిరాజు సందడి చేశారు..ఈ సందర్భంగా అనసూయ మాట్లాడుతూ చేర్యాల ప్రాంత ప్రజలు అందరూ ఈ షాపింగ్ మాల్ లో బట్టలు కొనుగోలు చేయాలని తక్కువ ధరలో మంచి బట్టలు వస్తున్నాయి అని తెలిపారు, తనను ఆహ్వానించిన షాపింగ్ మాల్ యాజమాన్యానికి అనసూయ ధన్యవాదాలు తెలిపారు...చైల్డ్ ఆర్టిస్ట్ బులిరాజు తన డైలాగులతో అందరినీ ఆకట్టుకున్నారు..కార్యక్రమంలో డి సి సి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

## కిమ్స్ లో న్యూరోమస్క్యులార్ ఫెసిలిటేషన్ వర్క్ షాప్

**ముఖ్య అతిథిగా పాల్గొన్న నెదర్లాండ్స్ సాక్షియన్ యూనివర్సిటీ డాక్టర్**

**సికింద్రాబాద్, ఆగస్ట్ 14 ( సిద్దిపేట పవర్) :**

కిమ్స్ హాస్పిటల్స్ రీహాబిలిటేషన్ విభాగం మరియు ఏషియన్ ట్రాన్స్ కేర్ రీహాబిలిటేషన్ సెంటర్ సంయుక్తంగా క్లినికల్ రీజనింగ్ ఇన్ ప్రోప్రియోసెప్టివ్ న్యూరోమస్క్యులార్ ఫెసిలిటేషన్ పై కీలక ప్రసంగాన్ని నిర్వహించాయి. దేశంలోని పలు ప్రాంతాల నుంచి ఫిజియోథెరపిస్టులు పాల్గొన్న 10 రోజుల ప్రాక్టికల్ వర్క్షాప్ కీలక ప్రసంగంతో ముగిసింది. ఈ హైబ్రిడ్ ఈవెంట్‌లో దేశవ్యాప్తంగా 300 మందికి పైగా ఫిజియోథెరపిస్టులు పాల్గొన్నారు. నెదర్లాండ్ లోని సాక్షియన్ యూనివర్సిటీకి చెందిన అంతర్జాతీయ ఖ్యాతి గల ఐపీఎన్ఎఫ్ఏ ఇన్‌స్ట్రక్టర్ డాక్టర్ ఫ్రెడ్ స్మేడ్స్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కీలక ప్రసంగం ఇచ్చారు. మస్క్యులోస్కెలెటల్ మరియు న్యూరాలజికల్ సమస్యలతో బాధపడుతున్న రోగులలో స్థూల మోటార్ నైపుణ్యాలను మెరుగుపరచడానికి న్యూరో ఫెసిలిటేషన్ టెక్నిక్స్ ను ఏకీకృతం చేయడంలోని ప్రాముఖ్యత, దాని వెనుక ఉన్న తార్కికతపై ఆయన చర్చించారు. అలాగే, పలు వ్యాధులతో బాధపడుతున్న రోగుల పునరావాసంలో ఉపయోగించే పద్ధతులను ప్రదర్శించారు.ఈ సందర్భంగా ఏషియన్ ట్రాన్స్కేర్ రీహాబిలిటేషన్ సెంటర్ యూనిట్ హెడ్ డాక్టర్ సునీల్ రెడ్డి (పీటీ) మాట్లాడుతూ ..ఈ వర్క్షాప్ లక్ష్యం థెరపిస్టులను ఒక వేదికపైకి తీసుకువచ్చి, ప్రోప్రియోసెప్టివ్ న్యూరోమస్క్యులార్ ఫెసిలిటేషన్‌ను అర్థం చేసుకునేలా చేయడం, అంతర్జాతీయ నిపుణుల మార్గదర్శకత్వంలో వారికి ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వడమని తెలిపారు. కిమ్స్ ఆసుపత్రుల సెంటర్ ఫర్ రీహాబిలిటేషన్ డైరెక్టర్ డాక్టర్ సుధీంద్ర వూటూరి మాట్లాడుతూ – ఫిజియోథెరపీ, ఆధునిక వైద్య సేవలకు సాటిగా వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ప్రోప్రియోసెప్టివ్ న్యూరోమస్క్యులార్ ఫెసిలిటేషన్ (పీఎన్ఎఫ్) అనేది శరీరంలోని ప్రోప్రియోసెప్టర్లను లక్ష్యంగా చేసుకుని కండరాల బలం, సౌలభ్యం, సమతుల్యం, ఫంక్షనల్ మూవ్‌మెంట్ ప్యాటర్న్‌ను మెరుగుపరిచే రీహాబిలిటేషన్ పద్ధతి. ఇది గాయాల నుండి లేదా న్యూరాలజికల్ పరిస్థితుల నుండి కోలుకుంటున్న వ్యక్తుల పునరావాసంలోనే కాకుండా, క్రీడాకారులు పనితీరును గరిష్టం చేసుకోవడానికి, గాయాలను నివారించుకోవడానికి కూడా ఎంతో ఉపయోగకరమని తెలిపారు.




# యూరోకిడ్స్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల సందడి









**సికింద్రాబాద్, ఆగస్టు 14 ( సిద్దిపేట పవర్):**

సికింద్రాబాద్ పద్మారావునగర్ లోని యూరో కిడ్స్ స్కూల్ లో గురువారం ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహించారు. ప్లే గ్రూప్, నర్సరీ, ఎల్ కేజీ, యూకేజీ విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలు వేసి, పలు సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ఉట్టి కొట్టడం, నృత్య ప్రదర్శనలతో ఆడి పాడి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్తార్ విద్యావతి, కరస్పాండెంట్ థామస్ ఉదయ్ కుమార్,టీచింగ్, నాన్ టీచింగ్ స్టాప్, చిన్నారి విద్యార్థులు పాల్గొన్నారు.







# ఉత్తమ సేవకు శేరి కి పురస్కారం

**చేర్యాల, ఆగస్టు 14 (సిద్దిపేట పవర్)**

గత కొంతకాలంగా చేర్యాల పరిసర ప్రాంత పేద ప్రజలకు సేవలు అందిస్తున్న చేర్యాల పట్టణానికి చెందిన శేరి బాల నారాయణ గుప్త ను మనం ఫౌండేషన్ సంస్థ వారు గుర్తించి సంస్థ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాదులోని ఆర్టీసీ క్రాస్ రోడ్డు లోని కళాభారతి సిటీ కల్చరల్ సెంటర్ లో 2025 సంవత్సరాన్ని పురస్కరించుకుని అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా శేరి బాలనారాయణ గుప్తా కు బెస్ట్ సేవా గోల్డెన్ నంది నేషనల్ డాక్టరేట్ అవార్డు లకు కు ఎంపికై కాగా ఆయనకు సంస్థ సభ్యులు ఉత్తమ అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా శేరి బాల నారాయణ గుప్తా ను పలువురు నాయకులు, వ్యాపారస్తులు శాలువాతో ఘనంగా సన్మానించి మిఠాయిలు తినిపించి అభినందించారు.




## యూరియా కోసం రైతుల రాస్తారోకో

**సిద్దిపేట:**

దుబ్బాక మండలం హబ్సిపూర్ చౌరస్తా వద్ద యూరియా కొరతతో రైతులు రాస్తారోకో నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతులకు గడ్డుకాలం ఏర్పడిందని, ఎరువుల పంపిణీలో ప్రభుత్వం విఫలమైందని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యేతో పాటు ఎంపీ రఘునందనావు ప్రత్యేక చొరవ తీసుకుని యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. పోలీసుల హామీతో రైతులు ఆందోళన విరమించారు.







## కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ సతీమణి కన్నుమూత

**పరామర్శించిన ఎమ్మెల్యే శ్రీగణేశ్**

**సికింద్రాబాద్, ఆగస్ట్ 14 ( సిద్దిపేట పవర్):**

కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ ప్యారసాని గౌరీశంకర్ సతీమణి కమలాదేవి గురువారం కన్నుమూశారు. సమాచారం తెలుసుకున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ గౌరీ శంకర్ ఇంటికి వెళ్లి కమలాదేవి భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా గౌరీశంకర్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఎమ్మెల్యే వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## ప్రజలను భయందోళనకు గురి చేస్తున్న కోతులు

**ప్రజల పై ప్రతి రోజు ఎక్కడో చోట కోతుల దాడి**

**భయం గుప్పట్లో ప్రజలు పట్టించుకునే నాధుడే కరువైనారు.**

**అధికారులు కోతుల భారీ నుండి కాపాడాలి**

**కోతులు పట్టుకోవడం మా పరిధిలో లేవు**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం**

:జగదేవపూర్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కోతుల గురించి ఈ ఓ రామ్ రెడ్డి తో మాకు వీటిపై చర్య తీసుకోవడానికి ఎలాంటి అధికారాలు లేవు అన్నారు. వెంటనే బీ ఆర్ యస్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు బుద్ధ నాగరాజు మాట్లాడుతూ ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని కోతులను పట్టించడానికి ఎంత ఖర్చైనా మేము కొంతమంది దాతలుతో మాట్లాడి పట్టించే బాధ్యత తీసుకుంటామని గ్రామపంచాయతీ ప్రజల సహకారం మాకు కావాలని అడగడం జరిగిందని అన్నారు. కోతుల ద్వారా ప్రతి రోజు ఎదో ఒక చిట్టా ఒకరి పైన దాడి చేయడం జరుగుతుందని అంత ఎందుకు మంగళవారం ఉదయం ఓ వ్యక్తి కిరాణా దుకాణానికి వెళ్ళుతుండగా ఆ వ్యక్తి ని తీవ్రంగా గాయ పరిచయ్యాయి వెంటనే కోతులు గాయ పరిచిన వ్యక్తి ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు. వెంటనే చికిత్స చేయడం జరిగిందని అన్నారు. ఇలా పోతే చిన్నపిల్లలు వృద్ధులు స్త్రీలు ఇలా పోతే ఎవరికీ రక్షణ కరువైందని తెలిపారు. వీరితో పాటుగా గ్రామ పెద్దలు యువత తదితరులు ఉన్నారు.





## మృతురాలి కుటుంబానికి రజక సంఘం ఆర్థిక సహాయం

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :**

జగదేవ పూర్ మండల కేంద్రమైన జగదేవ పూర్ లో అనారోగ్యానికి గురై గురువారం తెల్లవారుజామున రాచకొండ యాదమ్మ (75) అనే వృద్ధురాలు మృతి చెందింది. విషయం తెలుసుకున్న జగదేవపూర్ మండల రజక సంఘం నాయకులు గజ్వేల్ నియోజకవర్గ రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి జగదేవపూర్ మండల రజక సంఘం రజకుల సమస్యలు పరిష్కరిస్తూ మరోవైపు ఆపద సమయంలో ఆర్థికంగా ఆదుకోవడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ క్రమంలో జగదేవ పూర్ మండల రజక సంఘం నాయకులు చేస్తున్న సేవా కార్యక్రమాలు రాష్ట్రస్థాయిలో ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు.వీరితో పాటుగా రజక సంఘం నాయకులు రాచకొండ యాదగిరి రాచకొండ సీతయ్య ఆకారం నర్సింలు రాచకొండ బాల్ నరసయ్య రాచకొండ రాములు రాచకొండ శీను జాంగిర్ రాచమల్ల నర్సింలు బెజుగామ అశోక్ పీర్లపల్లి శివకృష్ణ నాగపురి రాములు కడవెరుగు మల్లేష్ రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.



# దుబ్బాకలో భారీ ఎత్తున తిరంగా ర్యాలీ




సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న తిరంగా ర్యాలీ కార్యక్రమంలో భాగంగా దుబ్బాక మున్సిపాలిటీ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులతో మరియు స్థానిక స్కూళ్ళు, కళాశాల విద్యార్థులతో కలిసి భారీ ఎత్తున పుర విధుల గుండా తిరంగా ర్యాలీని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి హిందువు ఇంటిపై జెండా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. మన హిందూ భావాలను ప్రతి ఒక్కరికి తెలియజేయాలి.ఈ కార్యక్రమంలో బీజేపీ శ్రేణులు దుబ్బాక మున్సిపల్ మాజీ అధ్యక్షుడు సుభాష్ రెడ్డి,దూలం వెంకట్ గౌడ్,మున్సిపల్ జనరల్ సెక్రెటరీలు గట్టు ప్రసాద్,ఆకుల నరేష్, భరత్, దిశ కమిటీ మెంబెర్ సుంకోజ్ ప్రవీణ్,బాచి,బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## కొండపాకలో విద్య పేరుతో ప్రభుత్వ భూమి కబ్జా

**ప్రభుత్వ భూమిలో వెంచర్ చేసిన ప్రభుత్వ టీచర్ ధన్గర్**

**పాఠశాల ముందు ధర్నా చేసిన కొనుగోలుదారులు**

**దీనిపై స్పందించని రెవెన్యూ అధికారులు**

**సిద్దిపేట జిల్లా విజన్ ఆంధ్ర ప్రతినిధి ఆగస్టు 14**

విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ప్రభుత్వ ఉద్యోగి ధనార్జన ధ్యేయంగా ప్రైవేటు పాఠశాలను ఏర్పాటు చేశాడు పాఠశాలను ఏర్పాటు చేయడమే కాకుండా ప్రభుత్వ భూమిని కబ్జా చేసి చుట్టూ కాంపౌండ్ నిర్మించుకున్నాడు కొన్ని సంవత్సరాల అనంతరం ఈ మధ్యకాలంలో ప్రభుత్వ భూమిని ప్లాట్లుగా విభజించి విక్రయించాడు. రిజిస్ట్రేషన్ చేసే సమయంలో మండల కేంద్రమైన కొండపాక కు చెందిన 156 సర్వే నంబర్ రిజిస్ట్రేషన్ చేసి వెలికట్ట శివారులోని 271 సర్వే నంబర్ ప్రభుత్వ భూమిని కొనుగోలుదారులకు కొలతలు వేసి ఇచ్చాడు. రిజిస్ట్రేషన్ అయిన ఆరు నెలల తర్వాత ప్రభుత్వ భూమిని కొని మోసపోయామని ఆందోళన చెందారు. ఈ విషయమై విక్రయించిన ప్రభుత్వ టీచర్ ను మధ్యవర్తిగా వ్యవహరించిన వ్యక్తిని నిలదీయడంతో వారు ముఖం సాటేశారు ఆందోళన చెందిన కొనుగోలు దారులు గురువారం నాడు పాఠశాల ముందు ధర్నా చేశారు. విషయం తెలుసుకున్న కుకునూరుపల్లి పోలీసులు ఆందోళనదారులకు సర్దిచెప్పి మాట్లాడిస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళనకారులు కుక్కునూరు పల్లి పోలీస్ స్టేషన్ కు వెళ్లారూ. ఈ విషయమై కొండపాక తహసిల్దారును. గజ్వేల్ ఆర్డీవోను సంప్రదించగా ఫోన్ కట్ చేశారు తప్ప సమాధానం ఇవ్వలేదు దీనినిబట్టి రెవెన్యూ అధికారులు సైతం వీరితో కుమ్మక్కైనట్లు పలువురు ఆరోపిస్తున్నారు

## నీరుపెద నవ వధువు పెళ్ళికి రూ. 5000/ ఆర్థిక సహాయం అందజేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు చిలుకూరి మహేందర్ రెడ్డి

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :**

జగదేవపూర్ మండల పరిధిలోని దౌలాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం ఆకారం వెంకటమ్మ కూతురు భాగ్య పెళ్లికి జిల్లా కాంగ్రెస్ యూత్ నాయకులు చిలుకూరి మహేందర్ రెడ్డి రూ.5000/ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి నిరుపేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటామని అన్నారు . వీరితో పాటుగా కుకునూరి కృష్ణ ముక్కెర ఇస్తరి తదితరులు ఉన్నారు



## అన్నదాతకు అండగా రోడ్డెక్కిన బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి

**రైతన్నలను ఆదుకోవాలని డిమాండ్**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం:**



వర్షాలను సైతం లెక్కచేయకుండా రాత్రనక పగలనక యూరియా కోసం లైన్లో నిలబడిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు యూరియా సరఫరలో పూర్తిగా ఫెయిల్ అయిందని తెలిపారు. గజ్వేల్ పట్టణంలోని ఇంద్ర పార్క్ చౌరస్తా వద్ద రోడ్డుపై ఆందోళన చేస్తున్న రైతులకు టిఆర్ఎస్ పార్టీ వంటేరు ప్రతాప్ రెడ్డి అండగా నిలుస్తూ రైతులకు మద్దతు తెలిపారు. యూరియా కొరతను తీర్చే వరకు ఉద్యమిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

రైతులు తమ బాధలను వంటేరు ప్రతాప్ రెడ్డి గారికి తెలుపుతూ తమకు యూరియా దొరకడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఇవ్వడంలేదని వంటేరు ప్రతాపరెడ్డి వద్ద తమ సమస్యలను తెలుపుతూ ఆవేదన వ్యక్తం చేశారు.

అబద్దాల పునాదుల మీద ఏర్పడిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో రైతుల పట్ల శాపం గా మారిందన్నారు రైతులకు యూరియా సరఫరా చేయడంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.

యూరియా కోసం రైతులు తమ పొలం పనులను వదులుకొని వర్షాలను సైతం లెక్కచేయకుండా భార్యా పిల్లలతో ఫర్టిలైజర్ షాపుల చుట్టూ ప్రదక్షిణలు చేసిన యూరియా దొరకక గంటల తరబడి రోజుల తరబడి వేచి చూడాల్సిన దుస్థితిని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకురావడం చాలా దుర్మార్గం అని తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికార బలంతో రాత్రిపూట అధికారులు కాంగ్రెస్ నాయకులకు యూరియా టోకెన్లు ఇవ్వడం చాలా దారుణం అన్నారు యూరియాను కాంగ్రెస్ నాయకులు బ్లాక్లో అమ్ముకుంటున్నారని మండిపడ్డారు.రైతులకు యూరియా దొరకక పెండ్లిలు పేరంటాలు పండుగ , పబ్బాలు మానుకొని యూరియా కోసం ఎక్కడ చూసినా ఏ సెంటర్లో చూసిన యూరియా కోసం రైతులు బారులు తీరుతున్నారని తెలిపారు

ముందు చూపులేని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.

గతంలోని కెసిఆర్ ప్రభుత్వంలో గజ్వేల్కు రైల్వే పాయింట్ తీసుకొచ్చి గజ్వేల్ లో పుష్కలంగా యూరియాను ఉంచడమే కాకుండా గజ్వేల్ నుండి సిద్దిపేట కామారెడ్డి నిజాంబాద్ కరీంనగర్ మెదక్ అదిలాబాద్ గజ్వేల్ నుండి కొన్ని వేల లారీ ల ద్వారా దక్షిణ తెలంగాణలోని రైతులకు అందించడం జరిగింది అన్నారు నేడుకాంగ్రెస్ ప్రభుత్వం లో ఆ పరిస్థితి లేదన్నారు.వెంటనే గజ్వేల్ లోనీ రైల్వే రేట్ పాయింట్ వద్ద యూరియాను రైతులకు అందుబాటులో ఉంచాలని కాంగ్రెస్ ప్రభుత్వం అని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఎల్లుండి శనివారం 10 గంటలకు గజ్వేల్ మండలంలోని రిమ్మనగూడ జాతీయ రహదారిపై వేలాదిమంది రైతులతో ధర్నా చేస్తూ వంట వార్పు కార్యక్రమం చేసి రాజీవ్ రహదారిని దిగ్బంధం చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.రైతు దేశానికి వెన్నెముక రైతు లేనిదే రాజ్యం లేదు అంటారు కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు మాత్రం పంటలు పండించాలంటే అరిగోస పడుతున్నారని తెలిపారు

కాంగ్రెస్ అంటేనే రైతుకు కష్టాలు అని తెలిపారు.

సబ్కా సాత్ సబ్కా వికాస్ అనే గొప్పలు చెప్పుకునే నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతుల పట్ల కేవలం మాటలకే పరిమితమైందని మండిపడ్డారు తెలంగాణ రాష్ట్రంలో ఎనిమిది మంది బిజెపి ఎంపీలు ఉన్న, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు ఉన్న తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి యూరియాను అందించడంలో యూరియా సరఫరా చేయడంలో కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు.

కేంద్రంలో నరేంద్ర మోడీ సర్కార్ తెలంగాణ రాష్ట్రానికి 12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా పంపించామని గొప్పలు చెప్పుకుంటున్న తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు యూరియాను ఎక్కడ సరఫరా చేస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రంలోని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అబద్ధాలాడుతూ రైతన్నలను మోసం చేస్తూ దొంగ మాటలను చెప్తూ కాంగ్రెస్ బిజెపి నాయకులు రాజకీయ లబ్ధి పొందుతూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు.కేంద్ర ప్రభుత్వం మేము యూరియా ఇస్తున్నామని చెప్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు యూరియా సరఫరా చేయడం లేదని ఇందులో దొంగలు ఎవరని కాంగ్రెస్ బిజెపి పార్టీలకు ప్రశ్నించారు. వ్యవసాయ శాఖ మంత్రి రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎకరానికి రెండు యూరియా 2బస్తాలు ఇవ్వాల్సిన చోట ఒకే యూరియా బస్తా ఇవ్వడం లేదని అవి కూడా సకాలంలో ఇవ్వడంలేదని అన్నారు. ఇంకో 5 రోజులలో యూరియా అందకపోతే పంటలు నాశనం అయ్యే ప్రమాదం ఉందన్నారు. గతంలోని కేసీఆర్ ప్రభుత్వంలో రైతులకు ఇంటి వద్దనే కావలసినంత యూరియా, ఎరువులు విత్తనాలు సకాలంలో పంపిణీ చేశామని తెలిపారు. గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో రైతులు ఏ సీజన్లో కూడా రైతులు కానీ అసౌకర్యానికి ఇబ్బందులకు గురి కాలేదని తెలిపారు.

కాంగ్రెస్ రేవంత్ రెడ్డి పాలనలో రైతన్నలు కన్నీరు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రజా పాలన మార్పు స్పష్టంగా ఉంది యూరియా దొరకడమే కష్టంగా ఉందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ రేవంత్ రెడ్డి అసమర్థ విధానాల వలన రైతుల యొక్క ఆర్థిక పరిస్థితి దివాలా తీసే విధంగా ఉందన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు వచ్చిరాని కరెంటు వలన అంది అందని ఎరువులు విత్తనాల వలన గజ్వేల్ నియోజకవర్గం లో రోజు పది ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతున్నాయని నెలకు 300 ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతున్నాయని వందల మోటార్లు నియోజకవర్గ వ్యాప్తంగా కాలిపోయి రిపేర్ షాప్ లలో ఉన్నాయని ఒక్క మోటారుకు 5000 వరకు రైతులు ఖర్చు పెడుతున్నారని ఇదేనా ప్రజా పాలన అంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. రైతులకు అంది అందనీ పెట్టుబడి సహాయం వలన రైతులు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.

రైతులకు సకాలంలో అంది అందని విత్తనాలు యూరియా వలన రైతులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతూ రైతులు ఆగమవుతున్నారని దివాలా తీస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, మాజీ జెడ్పిటిసి పంగ మల్లేశం, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి కౌన్సిలర్లు గోపాల్ రెడ్డి, దుర్గాప్రసాద్,గుంటూకు రాజు, మల్లేశం, మామిడి శ్రీధర్, సర్పంచులు దయాకర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి నాయకులు నర్సింగరావు పాల రమేష్ గౌడ్ అహ్మద్ హనుమంత రెడ్డి కటిక శ్రీను, నాతని అశోక్ రైతులు తదితరులు ఉన్నారు.